# విశాల భారతి
తెలుగు దిన పత్రిక
epaper:vishalabharati.com
బుధవారం, హైదరాబాద్ 06.08.2025
24 క్యారెట్లు 10,222.00
కిలో వెండి 1,25,000
33 °C
సంపుటి:3 | సంచిక:219
www.vishalabharati.com


## ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం

- అందరికీ సంక్షేమ ఫలాలు
- రేషన్ కార్డుల పంపిణీలో మంత్రి శ్రీధర్ బాబు



3 లో



## అసెంబ్లీలో రేవంత్ ప్రభుత్వాన్ని కడిగేస్తాం: హరీష్‌రావు

- కాళేశ్వరం కమిషన్ నివేదికపై తన్నీరు హరీష్‌రావు స్పందించారు
- తెలంగాణ భవన్‌లో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు
- నివేదికపై పూర్తి ఆధారాలతో హరీష్‌రావు బ్రీఫింగ్ చేశారు
- కాళేశ్వరం కమిషన్ నివేదిక పూర్తిగా ట్రాష్ అని విమర్శించారు
- ముఖ్యమంత్రి బాధ్యతను మాత్రమే కేసీఆర్ నిర్వర్తించారని అన్నారు
- రాజకీయ జోక్యం ఎలా అవుతోందని ప్రశ్నల వర్షం కురిపించారు
- సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజా సమస్యలు పట్టడం లేదన్నారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** కాళేశ్వరం కమిషన్ నివేదికపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు మంగళవారం తెలంగాణ భవన్‌లో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్

.. మిగతా 2 లో



## రేవంత్ రాజకీయం.. ఆవేశమే లేదు

# అంతా పక్కా ప్లానే!

### రేవంత్ రెడ్డి ప్రసంగాలు చూసి తొందరపడతారేమో అంటున్నారు

- రాజకీయాన్ని రాజకీయంగా పాలనను పాలనగా చేస్తున్నారు
- కక్ష సాధింపులన్న ప్రచారం రాకుండా చేస్తున్నారు
- ప్రత్యర్థులను చావుదెబ్బ కొట్టడానికి ఏం చేయాలో అది చేస్తున్నారు
- కాళేశ్వరం రిపోర్టు విషయంలో బీఆర్ఎస్‌ను ఉక్కిరిబిక్కిరి చేయడం ఖాయం
- కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందనే వాదనను ప్రజల్లోకి తీసుకెళ్లారు
- అందుకే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటు చేశారు
- తెలంగాణ రాజకీయాల్లో కేసీఆర్ రిటైర్డ్ చాణక్య అయిపోయారు

2 లో

రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు పడిన బాధలు, చేసిన ఆవేశపూరిత ప్రసంగాలు, ఇప్పుడు బహిరంగసభల్లో ఇస్తున్న ప్రసంగాలు చూస్తే ఆయన తొందరపడతారేమో అని కొంత మంది కంగారు పడుతూ ఉంటారు. కానీ రేవంత్ రెడ్డి రాజకీయాన్ని రాజకీయంగా.. పాలనను పాలనగా చేస్తున్నారు. అదే సమయంలో ఆయన చేయాలనుకున్నది చేస్తున్నారు. - విశాలభారతి, స్టేట్ బ్యూరో



## రాజీనామాకైనా సిద్ధమే.. రాజగోపాల్ రెడ్డి

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- ప్రజల కోసం మళ్లీ రాజీనామాకైనా సిద్ధమేనని అన్నారు
- మళ్లీ ఉప ఎన్నిక తెస్తానని హాట్ కామెంట్స్ చేశారు
- మునుగోడుకు మళ్లీ ఉప ఎన్నిక తెస్తానని హాట్ కామెంట్స్ చేశారు
- ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే మంత్రి పదవి రాలేదని అంటున్నారు
- ఎల్బీనగర్ నుంచి పోటీ చేస్తే మంత్రి పదవి ఇస్తామని అధిష్ఠానం చెప్పింది

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** కాంగ్రెస్ సీనియర్ నేత, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మునుగోడు ప్రజల కోసం మళ్లీ రాజీనామాకైనా సిద్ధమేనని.. అవసరమైతే మునుగోడుకు మళ్లీ ఉప ఎన్నిక తెస్తానని హాట్ కామెంట్స్ చేశారు. పదవుల కోసం పాకులాడే వ్యక్తిత్వం నాది కాదని.. నాలాంటి వ్యక్తికి మంత్రి పదవి వస్తే ప్రజలకే మేలని అన్నారు. మంగళవారం సంస్థాన్ నారాయణపురం మండలం

మిగతా 2 లో

## పైపు లీకేజీ.. పట్టించుకోని బంచరాయితండ గ్రామ కార్యదర్శి

- సమస్యను పరిష్కారం చేయని కార్యదర్శి యాకుబ్ పాషా పై తక్షణమే చర్యలు తీసుకోవాలి
- పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్



4 లో



## ఫోన్ ట్యాపింగ్ కేసు.. సిట్ ఎదుటకు బండి సంజయ్

- బండి సంజయ్ 8వ తేదీన సిట్ ఎదుట హాజరు కానున్నారు
- గతంలోనే ఆయనకు సిట్ నోటీసులు ఇచ్చింది
- బాధితుడిగా వచ్చి వాంగ్మూలం ఇవ్వాలని కోరింది
- ఎనిమిదో తేదీన వస్తానని పోలీసులకు లేఖ రాశారు
- సిట్ విచారణకు సంజయ్ వ్యక్తిగత సిబ్బంది కూడా హాజరవుతారు ఫోన్ ట్యాపింగ్ పై కేంద్ర నిఘావర్గాల ద్వారా కీలక సమాచారం


2 లో

## గువ్వల రాజీనామా గులాబీ దళాన్ని కలవరపరుస్తోందా?

- బీఆర్ఎస్ ఇంటాబయటా పెనుసవాళ్లను ఎదుర్కొంటుంది
- కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలు, అంతర్గత కలహాలు
- పార్టీ నాయకత్వం ప్రజాక్షేత్రంలోకి రాకపోవడం వంటి పరిణామాలు
- కాళేశ్వరం ప్రాజెక్టు ఇప్పుడు ఆ పార్టీకి పెను శాపంగా మారింది
- కమిషన్ నివేదిక కేసీఆర్ ప్రతిష్ఠను తీవ్రంగా దెబ్బతీసింది
- కవిత వ్యవహారశైలి పార్టీలో గందరగోళానికి కారణమవుతోంది
- కుటుంబ కలహాలు క్యాడర్‌ను అయోమయానికి గురిచేస్తున్నాయి
- బీజేపీలో బీఆర్ఎస్ విలీనం ఊహాగానాలు కూడా బలహీనపరుస్తున్నాయి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** రెండేళ్ల క్రితం వరకు తిరుగులేని శక్తిగా వెలుగొందిన భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ ఇప్పుడు ఇంటాబయటా పెనుసవాళ్లను ఎదుర్కొంటోందన్న చర్చ రాజకీయ వర్గాల్లో విస్తృతంగా జరుగుతోంది. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలు, అంతర్గత కలహాలు, పార్టీ నాయకత్వం ప్రజాక్షేత్రంలోకి రాకపోవడం

మిగతా 2 లో



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం
06.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
2
vishalabharathi Telugu Daily

## వివాహ ఆహ్వాన పత్రిక అందజేసిన బిఆర్ఎస్ నాయకులు దండెం రాం రెడ్డి




**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
తుర్కయంజాల్ లోని పరిణయ కన్వెన్షన్ హాల్లో జరగనున్న దండెం నరసింహారెడ్డి పెద్ద కుమారుడు అఖిల్ రెడ్డి రుచితారెడ్డిల వివాహానికి హాజరుకావాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక,విద్యుత్ ప్రణాళిక శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క తోపాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి తన అన్న కుమారుడి వివాహానికి హాజరుకావాలని వివాహ పత్రికను అందజేయడం జరిగిందని ఇబ్రహీంపట్నం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు దండెం రామ్ రెడ్డి తెలిపారు.

GENERAL NEWS

# రేవంత్ రాజకీయం.. ఆవేశమే లేదు అంతా పక్కా ప్లానే!

- రేవంత్ రెడ్డి ప్రసంగాలు చూసి తొందరపడతారేమో అంటున్నారు
- రాజకీయాన్ని రాజకీయంగా పాలనను పాలనగా చేస్తున్నారు
- కక్ష సాధింపులన్న ప్రచారం రాకుండా చేస్తున్నారు
- ప్రత్యర్థులను చావుదెబ్బ కొట్టడానికి ఏం చేయాలో అది చేస్తున్నారు
- కాళేశ్వరం రిపోర్టు విషయంలో బీఆర్ఎస్‌ను ఉక్కిరిబిక్కిరి చేయడం ఖాయం
- కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందనే వాదనను ప్రజల్లోకి తీసుకెళ్లారు
- అందుకే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటు చేశారు
- తెలంగాణ రాజకీయాల్లో కేసీఆర్ రిటైర్డ్ చాణక్య అయిపోయారు



పద్ధతిగా చేస్తున్నారు. కక్ష సాధింపులన్న ప్రచారం రాకుండా చేస్తున్నారు. రాజకీయంగా ప్రత్యర్థులను చావుదెబ్బ కొట్టడానికి ఏం చేయాలో అది చేస్తున్నారు. కాళేశ్వరం రిపోర్టు విషయంలో రేవంత్ స్లో అండ్ స్టడీ వ్యూహం బీఆర్ఎస్‌ను ఉక్కిరిబిక్కిరి చేయడం ఖాయంగా కనిపిస్తోంది.

కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో అడ్డగోలుగా దోచుకున్నారన్న అభిప్రాయాన్ని ప్రజల్లోకి బలంగా నాటడంలో రేవంత్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడే సక్సెస్ అయ్యారు. ఇపుడు దాన్ని నిరూపించాల్సి ఉంది. నేరుగా కేసులు పెట్టి అరెస్టులు చేస్తే.. అది బ్యాక్ ఫైర్ అవుతుంది. అందుకే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటు చేశారు. ఆ కమిషన్ కు ప్రభుత్వం తరపున సమాచారం ఇచ్చారు. సహజంగానే కేసీఆర్ అన్ని నిబంధనలు ఉల్లంఘించి అంతా తాను అనుకున్నట్లే చేశారు కాబట్టి అదే విషయాన్ని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చెప్పారు. బాధ్యులెవరో చెప్పారు. ఇక రేవంత్ ఆట ప్రారంభించారు.

కాళేశ్వరం రిపోర్టుపై ప్రాథమికమైన అంశాలను ప్రజల ముందు ఉంచారు. పూర్తి రిపోర్టును ప్రజల ముందు ఉంచుతామని అసెంబ్లీలో అందరి అభిప్రాయాలు వింటామన్నారు. అంటే అసెంబ్లీలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన 665 పేజీల నివేదికపై సమగ్రమైన చర్చ జరుగుతుంది. అందులో ఉన్న వన్నీ బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవకవతకలే. ఎక్కడెక్కడ కేసీఆర్ ను ఇరికించవచ్చో.. ఎక్కడెక్కడ హరీష్ ను రోడ్డున పడేయవచ్చో చూసుకుని మరీ క్రిమినల్ చర్యలకు ఆదేశిస్తారు.

అప్పటికే అసలు విషయాలు అసెంబ్లీ ద్వారా ప్రజలకు చేరిపోతాయి కాబట్టి.. కక్ష సాధింపులన్న ఆలోచనలు.. ఆరోపణలు రావు.

తెలంగాణ రాజకీయాల్లో కేసీఆర్ రిటైర్డ్ చాణక్య అయిపోయారు. ఆయన పార్టీని గెలిపించలేకపోయారు. పార్టీ పతనాన్ని అడ్డుకోలేకపోతున్నారు. ఆయనను కూడా కార్నర్ చేసే విధంగా రేవంత్ రెడ్డి కొత్త చాణక్యుడిగా అవతరించారు. రేవంత్ రెడ్డి ఎలాంటి వ్యూహాలు పన్నుతారో అర్థం చేసుకోలేకపోతున్నారు. ఆయనకు కౌంటర్ ఇవ్వడానికి ఏం చేయాలో కూడా తెలుసుకోలేకపోతున్నారు. ఫలితంగా కేటీఆర్ లోని అసహనం.. పరిధులు దాటుతోంది. దాన్ని కూడా రేవంత్ తనకు అనుకూలంగా మల్చుకుంటున్నారు. రేవంత్ ఆగి ఆగి.. కొట్టబోయే దెబ్బలను బీఆర్ఎస్ ఎలా కాచుకుంటుందన్నదే ఇప్పుడు అత్యంత కీలకం.

# గువ్వల రాజీనామా గులాబీ దళాన్ని కలవరపరుస్తోందా?

(మొదటి పేజీ తరువాయి)

వంటి పరిణామాలు బీఆర్ఎస్ బలహీనపడుతుందనే అభిప్రాయానికి బలం చేకూరుస్తున్నాయి. ఈ పరిణామాలన్నీ పార్టీ హార్డ్‌కోర్ కార్యకర్తలు, అభిమానులను కలవరపెడుతున్నాయి.

బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా ప్రతిష్టాత్మకంగా భావించిన కాళేశ్వరం ప్రాజెక్టు ఇప్పుడు ఆ పార్టీకి పెను శాపంగా మారింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికలో ప్రాజెక్టులో జరిగిన అవకతవకలకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యక్షంగా బాధ్యత వహించాలని పేర్కొనడం కేసీఆర్ ప్రతిష్టను తీవ్రంగా దెబ్బతీసింది. ఒక ప్రాజెక్ట్ వైఫల్యం, దానిపై వచ్చిన అవినీతి ఆరోపణలు పార్టీ నైతిక బలంపై ప్రభావం చూపుతాయి. ఈ నివేదిక బీఆర్ఎస్ కేడర్‌లో ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసిందన్నది నిర్వివాదాంశం. వీటికి తోడు గొర్రెల స్కామ్, ఫోన్ ట్యాపింగ్ కేసు, కేటీఆర్‌పై ఫార్ములా కార్ రేస్ కేసు వంటివి కూడా పార్టీకి ప్రతికూలంగా మారాయి.

కాళేశ్వరం సంక్షోభం ఒకవైపు ఉండగానే, మరోవైపు బీఆర్ఎస్ అధినేత కుమార్తె, ఎమ్మెల్సీ కవిత వ్యవహారశైలి పార్టీలో గందరగోళానికి కారణమవుతోంది. సొంత పార్టీ నాయకులపై, ముఖ్యంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై పరోక్ష విమర్శలు చేస్తూ ఆమె చేస్తున్న వ్యాఖ్యలు పార్టీలో అంతర్గత ఆధిపత్య పోరును స్పష్టం చేస్తున్నాయి. ఈ కుటుంబ కలహాలు క్యాడర్‌ను అయోమయానికి గురిచేస్తున్నాయి. నాయకత్వంలో ఐక్యత లేకపోవడం పార్టీ పతిష్ఠతకు పెద్ద అవరోధంగా మారుతుంది. లిక్కర్ కేసులో జైలుకు వెళ్లినప్పుడు తనకు పార్టీ అండగా లేదని పదే పదే చెబుతున్న కవిత, ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల కోసం పార్టీకి సంబంధం లేకుండా 72 గంటల నిరాహార దీక్షకు దిగారు.

అధికారం కోల్పోయిన తర్వాత ఒక రాజకీయ పార్టీకి ప్రతిపక్ష పాత్ర అత్యంత కీలకం. కానీ బీఆర్ఎస్ ఈ విషయంలో పూర్తిగా విఫలమైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై బలమైన ప్రతిపక్షంగా నిలబడటంలో బీఆర్ఎస్ నాయకత్వం పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ప్రభుత్వ లోపాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విషయంలోనూ నిశ్శబ్దంగా ఉంది. ఇది ప్రజల్లో పార్టీపై నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తోంది. ఇచ్చిన ప్రధాన వాగ్దానాల్లో రైతు రుణ మాఫీ, రైతు భరోసా వంటి వాటిని కూడా కాంగ్రెస్ సంపూర్ణంగా అమలు చేయలేని పరిస్తితి ఉంటే దీనిపై కేవలం మాజీ మంత్రి హరీష్ రావు లాంటి ఒకరిద్దరు నేతలు మాత్రమే ఆందోళన చేశారు.

అధికారంలో ఉన్నప్పుడు కుటుంబ పార్టీగా మారిన బీఆర్ఎస్.. ఇప్పుడు ప్రతిపక్ష పాత్ర పోషించేందుకు కుటుంబేతర నేతల వైపు చూడాల్సి వచ్చినా ఎవరూ ఆ స్థాయిలో స్పందించలేని దుస్థితి.

బీజేపీలో బీఆర్ఎస్ విలీనం ఊహాగానాలు కూడా పార్టీని మరింత బలహీనపరుస్తున్నాయి. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తన అనుచరుల వద్ద ఈ ఊహాగానాలను ప్రస్తావిస్తూ పార్టీకి రాజీనామా చేయడం దీనికి తాజా ఉదాహరణ. ఇది పార్టీ నాయకత్వం, భవిష్యత్తుపై ఉన్న సందేహాలకు అద్దం పడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో పార్టీని నమ్ముకున్న నాయకులు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కునే అవకాశం ఉంది. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేయాలన్న కుట్ర జరుగుతోందంటూ స్వయంగా కేసీఆర్ కూతురు కవిత వ్యాఖ్యానించడం పార్టీ నేతలు ఇతర పార్టీలకు వలస వెళ్లేలా ప్రేరేపించినట్టయింది.



బీఆర్ఎస్ రజతోత్సవ సభ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపకపోవడం, కేసీఆర్ ప్రజాక్షేత్రంలోకి రాకపోవడం వంటివి పార్టీ నాయకత్వంలో ఉన్న స్తబ్దతకు నిదర్శనాలు. పార్టీ అధ్యక్షుడిగా, మాజీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ క్రియాశీలకంగా వ్యవహరించకపోవడం కార్యకర్తల్లో నిరాశను కలిగిస్తోంది. ఒక బలమైన నాయకుడు లేకపోవడం వల్ల పార్టీని నడిపించేందుకు సరైన దిశానిర్దేశం కొరవడింది.

ఈ పరిణామాలన్నీ బీఆర్ఎస్‌కు ఒక సవాల్‌గా మారాయి. కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన నివేదిక, కుటుంబంలో ఆధిపత్య పోరు, బలహీనమైన ప్రతిపక్ష పాత్ర, నాయకత్వ స్తబ్దత వంటి కారణాలు బీఆర్ఎస్‌ను బలహీనపరుస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల చర్చ కూడా ఇదే రీతిలో సాగుతోంది.

పార్టీ తిరిగి పుంజుకోవాలంటే కేసీఆర్ వల్లే సాధ్యమవుతుందని ప్రజలు, కార్యకర్తల నుంచి ఆశాభావం వ్యక్తమవుతోంది. కానీ బీఆర్ఎస్‌లోని ఈ పరిణామాలను కాంగ్రెస్, బీజేపీ సొమ్ము చేసుకునే అవకాశం ఉంది. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను తమ వైపు తిప్పుకోవాలన్న వ్యూహాలను రచించే సూచనలు కనిపిస్తున్నాయి.

# రాజీనామాకైనా సిద్ధమే.. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

లచ్చమ్మ గూడెం గ్రామంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేను ప్రభుత్వానికి ఏదైనా వ్యతిరేకంగా మాట్లాడితే మంత్రి పదవి రాలేదని మాట్లాడుతున్నానని అంటున్నారు. కానీ ఎల్బీనగర్ నుంచి పోటీ చేస్తే మంత్రి పదవి ఇస్తామని అధిష్టానం చెప్పినా కూడా మునుగోడు ప్రజల కోసం ఇక్కడ నుండే పోటీ చేశానని చెప్పారు. పదవిని అడ్డుపెట్టుకొని కోట్లు సంపాదించే వాడికి పదవి కావాలి నాలాంటి వారికి ప్రజలే ముఖ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరేటప్పుడే తనకు మంత్రి పదవి హామీ ఇచ్చారు. ఎంపీ ఎన్నికల అప్పుడు కూడా హామీ ఇచ్చారు. ఇక పదవి ఇస్తారా ఇవ్వరనేది మీ ఇష్టం. పార్టీలో నేను కూడా సీనియర్ నేతనే కాబట్టి మంత్రి పదవి ఆశించడంలో తప్పులేదని తన మనసులో మాట బయటపెట్టారు.

వేరే పార్టీలో నుంచి వచ్చిన వారికి నాకంటే జూనియర్లకు మంత్రి పదవి ఇచ్చినప్పుడు నేను అడగడంలో తప్పేంటని ప్రశ్నించారు. మునుగోడు ప్రజల సంక్షేమం కోసం మళ్లీ రాజీనామాకైనా సిద్ధమేనని కీలక వ్యాఖ్యలు చేశారు. కాగా, మంత్రి పదవి దక్కకపోవడంతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం.

కేబినెట్ విస్తరణలో రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఖాయమని ప్రచారం జరిగింది. కానీ వివిధ సమీకరణాల నేపథ్యంలో ఆయనకు మంత్రి పదవి దక్కలేదు. దీంతో అప్పటి నుంచి ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు పొలిటికల్ సర్కిల్స్‌లో ప్రచారం జరుగుతోంది. ఈ తరుణంలో ఏకంగా ఎమ్మెల్యే పదవికి రాజీనామాకైనా సిద్ధమేనని రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అధికార కాంగ్రెస్ పార్టీలో చర్చనీయాంశంగా మారింది.

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- ప్రజల కోసం మళ్లీ రాజీనామాకైనా సిద్ధమేనని అన్నారు
- మళ్లీ ఉప ఎన్నిక తెస్తానని హాట్ కామెంట్స్ చేశారు
- మునుగోడుకు మళ్లీ ఉప ఎన్నిక తెస్తానని హాట్ కామెంట్స్ చేశారు
- ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే మంత్రి పదవి రాలేదని అంటున్నారు
- ఎల్బీనగర్ నుంచి పోటీ చేస్తే మంత్రి పదవి ఇస్తామని అధిష్టానం చెప్పింది





# అసెంబ్లీలో రేవంత్ ప్రభుత్వాన్ని కడిగేస్తాం: హరీష్‌రావు

- కాళేశ్వరం కమిషన్ నివేదికపై తన్నీరు హరీష్‌రావు స్పందించారు
- తెలంగాణ భవన్‌లో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు
- నివేదికపై పూర్తి ఆధారాలతో హరీష్‌రావు బ్రీఫింగ్ చేశారు
- కాళేశ్వరం కమిషన్ నివేదిక పూర్తిగా ట్రాప్ అని విమర్శించారు
- ముఖ్యమంత్రి బాధ్యతను మాత్రమే కేసీఆర్ నిర్వర్తించారని అన్నారు
- రాజకీయ జోక్యం ఎలా అవుతోందని ప్రశ్నల వర్షం కురిపించారు
- సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజా సమస్యలు పట్టడం లేదన్నారు

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై పూర్తి ఆధారాలతో హరీష్‌రావు బ్రీఫింగ్ చేశారు. హరీష్‌రావు ప్రెజెంటేషన్ చూసేలా బీఆర్ఎస్ నేతలు జిల్లాల్లో ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక పూర్తిగా ట్రాప్ అని విమర్శించారు. ముఖ్యమంత్రి బాధ్యతను మాత్రమే కేసీఆర్ నిర్వర్తించారని... రాజకీయ జోక్యం ఎలా అవుతోందని ప్రశ్నల వర్షం కురిపించారు. కేసీఆర్‌ను హింసించాలనే ధోరణి తప్పా.. సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజా సమస్యలు పట్టడం లేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు మాజీ మంత్రి హరీష్‌రావు.

దేశంలో చాలా కమిషన్లు న్యాయస్థానాల ముందు నిలబడలేదని చెప్పుకొచ్చారు. గతంలో చంద్రబాబుపై కూడా కమిషన్లు వేశారని.. అవి నిలబడలేదని గుర్తుచేశారు. సర్ ఆర్థర్ కాటన్ మాదిరిగా.. కేసీఆర్ కూడా తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోతారని ఉద్ఘాటించారు. తెలంగాణలో కమీషన్ల ప్రభుత్వం నడుస్తోందని ఆక్షేపించారు. 650పేజీల రిపోర్ట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతామని హెచ్చరించారు. కాళేశ్వరం నివేదికలో నచ్చిన పేరాలను లీక్ చేశారని... నచ్చని నాయకులను బద్నాం చేస్తున్నారని ధ్వజమెత్తారు మాజీ మంత్రి హరీష్‌రావు.

పీసీ ఘోష్ కమిషన్ నివేదిక కేంద్రాన్ని తప్పుపట్టినట్లుందని విమర్శించారు. కాళేశ్వరానికి అనుమతులు ఇచ్చిందే కేంద్ర ప్రభుత్వమని గుర్తుచేశారు. కాళేశ్వరం పూర్తి రిపోర్ట్ బయటకు వచ్చాక కాంగ్రెస్ సంగతి చూస్తామని వార్నింగ్ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే సీఎం రేవంత్‌రెడ్డి హడావుడి చేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక కుట్రతో జరిగిన వ్యవహారమని ఆరోపించారు. పోలవరం మూడుసార్లు కూలినా ఎన్డీఎస్‌ఏ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. మేడిగడ్డకు మాత్రం ఎన్డీఎస్‌ఏ మూడు సార్లు వచ్చిందని ఫైర్ అయ్యారు. ఇది కాంగ్రెస్, బీజేపీ కుటిల రాజకీయమని మండిపడ్డారు. తుమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్ట్ డిజైన్ చేసిన కాంగ్రెస్‌పైనే మెదట చర్యలు తీసుకోవాలని కోరారు మాజీ మంత్రి హరీష్‌రావు.

కాళేశ్వానికి కేంద్రం ఇచ్చిన అనుమతులు చూపిస్తే.. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తల ఎక్కడ పెట్టుకుంటారని ప్రశ్నించారు. అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆధారాలతో సహా కడిగేస్తామని హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డికి దమ్ముంటే.. మైక్ కట్ చేసి పారిపోకూడదని సవాల్ విసిరారు. కాళేశ్వరం ప్రాజెక్టు త్వరగా పూర్తి చేయడం కోసం ముఖ్యమంత్రి రివ్యూ చేయకుండా ఎలా ఉంటారని.. కేసీఆర్ కూడా అదే చేశారని చెప్పుకొచ్చారు. ఈ విషయాన్ని కూడా కేసీఆర్ సొంత నిర్ణయంగా రేవంత్ ప్రభుత్వం ఎలా చెబుతోందని నిలదీశారు. సీడబ్ల్యూసీ అనుమతి, కేబినెట్ నిర్ణయంతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం జరిగిందని స్పష్టం చేశారు. కేంద్రప్రభుత్వ సంస్థ వ్యాప్కోస్ సంస్థ కూడా మేడిగడ్డ వద్ద ప్రాజెక్ట్ కట్టవచ్చని చెప్పిందని మాజీ మంత్రి హరీష్‌రావు గుర్తుచేశారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు.. సిట్ ఎదుటకు బండి సంజయ్

- బండి సంజయ్ 8వ తేదీన సిట్ ఎదుట హాజరు కానున్నారు
- గతంలోనే ఆయనకు సిట్ నోటీసులు ఇచ్చింది
- బాధితుడిగా వచ్చి వాంగ్మూలం ఇవ్వాలని కోరింది
- ఎనిమిదో తేదీన వస్తానని పోలీసులకు లేఖ రాశారు
- సిట్ విచారణకు సంజయ్ వ్యక్తిగత సిబ్బంది కూడా హాజరవుతారు
- ఫోన్ ట్యాపింగ్ పై కేంద్ర నిఘావర్గాల ద్వారా కీలక సమాచారం



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కేంద్రమంత్రి బండి సంజయ్ ఎనిమిదో తేదీన సిట్ ఎదుట హాజరు కానున్నారు. గతంలోనే ఆయనకు సిట్ నోటీసులు ఇచ్చింది. బాధితుడిగా వచ్చి వాంగ్మూలం ఇవ్వాలని కోరింది. అయితే అప్పట్లో తీరిక లేకుండా ఉండటంతో తర్వాత వస్తానని సమాచారం ఇచ్చారు. తాజాగా ఎనిమిదో తేదీన వస్తానని పోలీసులకు లేఖ రాశారు. అదేరోజు సంజయ్ తోపాటు సిట్ విచారణకు సంజయ్ వ్యక్తిగత సిబ్బంది కూడా హాజరవుతారు.

ఫోన్ ట్యాపింగ్ పై కేంద్ర నిఘావర్గాల ద్వారా కీలక సమాచారం, ఆధారాలు సేకరించారని.. సిట్ ఎదుట కేంద్ర మంత్రి పలు ఆధారాలను సమర్పించే అవకాశం ఉందని ఆయన అనుచరులు చెబుతున్నారు. బీఆర్ఎస్ హయాంలో జడ్జీల ఫోన్లను సైతం ట్యాప్ చేయడంపట్ల బీజేపీ సీరియస్ గా ఉందని.. భార్యభర్తల బెడ్రూం మాటలను కూడా చేశారని గుర్తించారని అంటున్నారు. ఇప్పటికే ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలని హైకోర్టులో బీజేపీ లీగల్ సెల్ పిటిషన్ దాఖలు చేసింది.

బండి సంజయ్ విజ్ఞప్తితో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్, కేటీఆర్ పాత్రపై ఐబీ వర్గాలు ఆధారాలు సేకరిస్తున్నాయని చెబుతున్నారు. కేసీఆర్ చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశామని సిట్ ఎదుట రాధాకిషన్ రావు అంగీకరించారు. డీజీపీ ఆదేశాలతోనే ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు ప్రభాకర్ రావు వాంగ్మూలం ఇచ్చారు. ఈ కేసులో ఇప్పిటకే కేసీఆర్, కేటీఆర్ ల చుట్టూ ఉచ్చు బిగుస్తోందని భావిస్తున్నారు. ఈనెల 8న బండి సంజయ్ సిట్ ఎదుట బండి సంజయ్ ఇచ్చే వాంగ్మూలం కీలకం కానుంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పై జాతీయ స్థాయిలో చర్చపెట్టాలని భావిస్తున్నారు.

బండి సంజయ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నప్పుడు గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తన ఫోన్లు ట్యాప్ అయ్యాయని ఆరోపించారు. తనతో పాటు తన కుటుంబ సభ్యులు , క్తిగత సిబ్బంది ఫోన్లు కూడా ట్యాప్ చేశారని ఆరోపించారు. సిట్ దర్యాప్తులో బండి సంజయ్ ఫోన్ ట్యాపింగ్‌కు గురైన బాధితుల జాబితాలో ఉన్నట్లు సిట్ అధికారులు గుర్తించారు. మాజీ పోలీసు అధికారి ప్రణీత్ రావు ఫోన్‌లో లభించిన రికార్డింగ్‌లు , చాట్ హిస్టరీలలో ట్యాపింగ్‌కు సంబంధించిన సమాచారం బయటపడినట్లు సిట్ తెలిపింది. ఈ కేసులో బండి సంజయ్‌తో పాటు నాడు పీసీసీ చీఫ్ గా ఉన్న రేవంత్ రెడ్డి, ఈటల రాజేందర్, పొంగులేటి సుధాకర్ రెడ్డి, వివేక్ వేంకటస్వామి వంటి ప్రముఖుల ఫోన్లు కూడా ట్యాప్ చేసినట్లుగా ప్రచారం జరుగుతోంది. అయితే సీఎం రేవంత్ రెడ్డి తన ఫోన్ ట్యాప్ చేయలేదని అనుకుంటున్నానని.. అందుకే తనకు సిట్ నోటీసులు ఇవ్వలేదని తెలిపారు. బండి సంజయ్‌కు సన్నిహితుడైన బోయినపల్లి ప్రవీణ్ రావు ఫోన్ కూడా ట్యాప్ అయినట్లుగా భావిస్తున్నారు.

సిట్ బండి సంజయ్‌ను సాక్షిగా విచారించేందుకు 2025 జులై 24న హైదరాబాద్‌లోని లేక్ వ్యూ గెస్ట్ హౌస్‌లో హాజరు కావాలని నోటీసులు జారీ చేసింది, కానీ పార్లమెంట్ సమావేశాల కారణంగా ఆయన జులై 28కి సమయం కోరారు. అప్పుడు కూడా ఆయన తీరిక లేకుండా ఉండటంతో హాజరు కాలేకపోయారు. ఆగస్టు 8న మధ్యాహ్నం 3 గంటలకు హాజరు అవ్వాలని నిర్ణయించుకున్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం
06.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




# హర్యానా మాజీ గవర్నర్ దత్తాత్రేయను కలిసిన కార్పొరేటర్ కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ భారత జనతా పార్టీ సీనియర్ నాయకులు కళ్లెం బాల్ రెడ్డి ఆహ్వానం మేరకు తన నివాసానికి హర్యాన మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ విచ్చేసిన సందర్భంగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్యాణ్ నవజీవన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి తన యోగక్షేమాలను తెలుసుకోవడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో బిజెపి బలోపేతానికి తాను చేసిన సేవలను కొనియాడారు, అనంతరం దత్తాత్రేయ ఆత్మకథ పుస్తక ఆవిష్కరణ చేయడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్,హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి సత్యనారాయణ తో పాటు బిజెపి నాయకులు శ్రీధర్ రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్‌తో కుటుంబాలే నాశనం

## జి.వీరారెడ్డి అడిషనల్ కలెక్టర్

**చౌటుప్పల్, విశాలభారతి:**
సామాజిక అవగాహన ప్రయత్నంలో భాగంగా డ్రగ్స్ రహిత సమాజం కోసం యజ్ఞ ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన మిత్రమా మేలుకో మత్తుని కాదు జీవితాన్ని ఎంచుకో అనే గోడ పత్రికను యాదాద్రి భువనగిరి జిల్లా ఆడిషనల్ కలెక్టర్ జి.వీరారెడ్డి చే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది.తదనంతరం ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వాడడం వల్ల మీ జీవితాలే కాదు,మీ కుటుంబాలు కూడా నాశనం అవుతాయి అని,డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతీ ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఇలాంటి సామాజిక చైతన్య కార్యక్రమాలు రాబోయేరోజుల్లో సంస్థ ఆధ్వర్యంలో మరెన్నో కార్యక్రమాలను చేయాలని సూచించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు పాలెం వెంకటేష్, యాట మహేందర్, పంతంగి రంజిత్ కుమార్, ఎర్రబోయిన శ్రీను,ఉదయ్ కిరణ్, భూమిక తదితరులు పాల్గొన్నారు.



# నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్లోని శారదా నగర్ కాలనీలో దాదాపు 50 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న నూతన సిసి రోడ్ల నిర్మాణ పనులను మంగళవారం ఉదయం హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సంబంధిత అధికారులతో కాలనీ వాసులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... రాబోవు కాలంలో కాలనీవాసులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరిచూసుకుంటూ సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని, అదేవిధంగా కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యటివేక్షణ ఉండాలని వారు సూచించారు, ఈ కార్యక్రమంలో ఏ ఇ హేము నాయక్, వర్కి ఇన్స్పెక్టర్ సురేష్, బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి , కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు నరసింహారావు, యాదగిరి రావు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

**మునుగోడు, విశాలభారతి:**



నిజమైన నిరుపేద లబ్ధిదారులను ఎంపిక చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదలకు ఒక్క సంక్షేమ పథకం కూడా అందడం లేదనీ బి ఆర్ ఎస్ వి మునుగోడు మండల ప్రధాన కార్యదర్శి గుర్రాల సురేష్ అన్నారు ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక లో అవకతవకలు జరిగాయని.ప్రతి నిరుపేద కుటుంబానికి అందాల్సిన ప్రభుత్వ పథకం ఇందిరమ్మ ఇళ్లు అని కానీ స్థానిక నాయకులు మరియు అధికారులు కలిసి పేద ప్రజలకు పథకం అందకుండ అన్యాయం చేస్తూ తమకు సంబంధించిన వారికి కేటాయించి రాజకీయ ప్రయోజనాలు పొందాలనుకోవడం విడ్డూరంగా ఉందని. అర్హులని ఎంపిక చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయంలో ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయని అలాగే యాదవులకు గొర్రెల పంపిణీ మరియు దళిత బంధు లాంటి పథకాలు విడతల వారిగా అమలు చేయాల్సి వస్తే అధికారుల ద్వారానే డ్రా పద్ధతిలో అందరి ముందే ఎంపిక జరిగేదని. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ఏ ప్రాతిపదికన చేశారో అధికారులు సమాధానం చెప్పాలని అదేవిధంగా ఉన్నతాధికారులు దీని పైన చర్యలు తీసుకొని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే విధంగా కృషి చేయాలని అన్నారు.

# ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ కరపత్రం ఆవిష్కరణ

**డోర్నకల్, విశాలభారతి:**



మహబూబాబాద్ జిల్లా నాయకులు నూకల అభినవ్ రెడ్డి మంగళవారం రోజున ఆర్ అండ్ బి అతిథి గృహంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ మానుకోట జిల్లా ద్వితీయ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష , గుండగాని బాబు, గుండగాని సుందర్ గౌడ్, ప్రమోద్ ,లింగన్న ,ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మరిపెడ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ మూడు శ్రీ కుమార్ ఉపాధ్యక్షుడు బానోత్ ప్రవీణ్ మరియు ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు జిల్లా నాయకులు బోడ శ్రీను, గూగులోతు రాజు , ఇస్లావత్ హేమ, యాకుబ్ పాష పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం



- అందరికీ సంక్షేమ ఫలాలు
- రేషన్ కార్డుల పంపిణీలో మంత్రి శ్రీధర్ బాబు

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
నియోజకవర్గంలోని ఆరాంఘర్ వద్ద గల మెట్రో క్లాసిక్ గార్డెన్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు అందరికీ అందేలా నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఇప్పటివరకు 8614 కార్డులకు అప్రూవల్ వచ్చిందన్నారు. ప్రస్తుతం 537 కార్డుల పంపిణీ ఇస్తున్నట్లు వివరించారు.

రేషన్ కార్డులు లేని వారికి కొత్తగా కార్డులు మంజూరు చేసి, నిత్యావసర సరుకులు అందజేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నియోజకవర్గంలో నూతన రేషన్ కార్డుల పంపిణీని వేగవంతం చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ నారాయణ రెడ్డి, ఆర్డీఓ వెంకట్ రెడ్డి, రాజేంద్రనగర్ శంషాబాద్, గండిపేట్ మండలాల తాసిల్దార్లు, నాయకులు, అధికారులు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మిగిలిన సీట్లకు 8న వాకింగ్ కౌన్సిలింగ్

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం అందిస్తున్న వివిధ యూజీ కోర్సులకు సంబంధించి ఎన్ ఆర్ఐ/ ఎన్ఆర్ఐ ప్రాయోజిత కోటాలో మిగిలిన సీట్ల భర్తీ కోసం ఈ నెల 8వ తేదీన "వాక్ - ఇన్ - కౌన్సిలింగ్" నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ డాక్టర్ జి ఈ సి హెచ్ విద్యాసాగర్ ప్రకటించారు. రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ విభాగంలో ఈ వాక్ - ఇన్ - కౌన్సిలింగ్ 8వ తేదీ ఉదయం 11 గంటలకు జరగనుందని ఆయన తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్, ప్రవేశ రుసుములతో వాక్- ఇన్ - కౌన్సిలింగ్ కు హాజరు కావచ్చని రిజిస్ట్రార్ పేర్కొన్నారు. పూర్తి వివరాలకు యూనివర్సిటీ అధికారిక వెబ్ సైట్ www.pjtau.edu.in లో పొందవచ్చని ఆయన సూచించారు.

# వేగంగా సోకుతున్న కండ్ల కలక

- ఒకరి నుండి ఒకరికి సోకుతున్న వ్యాధి
- భౌతిక దూరం పాటించాలి



**ఆర్మూర్, విశాలభారతి:**
ఆర్మూర్ నియోజకవర్గంలో కండ్ల కలక వేగంగా సోకుతుంది. సీజన్ వ్యాధులు డెంగీ ,మలేరియా జ్వరాలు సోకుతున్నాయి తాజాగా కండ్ల కలక ప్రజలను కలవర పెడుతున్నాయి. కండ్ల కలకను పింకు 'ఐ 'అని కూడా అంటారు సాధారణంగా బ్యాక్టీరియా లేదా వైరస్ ఇన్ఫెక్షన్ వలన ఈ వ్యాధి ఒకరి నుండి ఇంకొకరికి వేగంగా వ్యాప్తి చెందుతుంది. వాతావరణంలో మార్పుల వలన మరియు గాలిలో ఎక్కువగా ఉండే తేమ బ్యాక్టీరియా కారణం అవుతుంది ఈ వైరస్ కళ్లను ప్రభావితం చేయడం వలన వ్యాధి సోకుతుంది. అప్రమత్తంగా ఉంటూ వ్యాధి బారిన పడకుండా భౌతిక దూరం పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలను నిర్మిస్తాం

**చౌటుప్పల్, విశాలభారతి:**
యాదాద్రి భువనగిరి జిల్లాలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా బలమైన ఉద్యమ కార్యచరణను రూపొందిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి. చౌటుప్పల్ మండల సమితి ఆధ్వర్యంలో నూతనంగా జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

యాదాద్రి జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ కి బలమైన పునాదులు ఉన్నాయని, తాత్కాలికంగా కొన్ని ఒడిదుడుకు లు ఎందుర్కొన్నప్పకి వాటన్నింటినీ తట్టుకొని మళ్ళీ ప్రజల్లోకి వెళ్తామని అన్నారు. సిపిఐ పార్టీకి ఈ జిల్లాలో అనేక త్యాగాలు చేసిన చరిత్ర ఉందని,అదే స్పూర్తితో ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు.జిల్లాలో అనేక సమస్యలు కొట్టుమిట్టడుతున్నాయని పెండింగ్ ప్రాజెక్టు కు పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందించాలని, ప్రభుత్వం ఈ జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీలు సక్రమంగా అమలు చేయాలని లేని యెడల సిపిఐ ఆధ్వర్యంలో ప్రజాపోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చెడె చంద్రయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చునగోని గాలయ్య,పల్లె శేఖర్ రెడ్డి,మున్సిపల్ కార్యదర్శి పగిల్ల మోహన్ రెడ్డి,ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్,రొండి నర్సింహా,బద్దుల సుధాకర్,టంగుటూరు రాములు, కుంటి పాపయ్య,సింగపంగ బుచ్చయ్య,రోషణ గారి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



# రూ.80 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**నాచారం, విశాలభారతి:**
భవాని నగర్ లో వీధి నెంబర్ 3, 4, 5 లలో 41 లక్షల రూపాయల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను స్నేహపురి కాలనీ హెచ్డిఎఫ్సి బ్యాంకు నుండి పార్కు వరకు ఐదు లక్షల రూపాయల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణం 4 లక్షల రూపాయల వ్యయంతో వి సి టి కాలనీలోని మేఫ్లవర్ అపార్ట్మెంట్ వద్ద భూగర్భ డ్రైనేజీ నిర్మాణం నాచారం ఎర్రకుంట లోని హిందూ స్మశాన వాటికలో 30 లక్షల రూపాయల రూపాయల వ్యయంతో స్నానాల గదులు మరియు అదనపు బర్నింగ్ ప్లాట్ ఫామ్ నిర్మాణ పనులను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శ్రీమతి శాంతి సాయి జెన్ శేఖర్ లు కలిసి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీమ్ సతీష్ ఏఈ వినీత్ మరియు డివిజన్ నాయకులు కార్యకర్తలు మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాపాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం
06.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేసుకోవాలి




**వాజేడు, విశాలభారతి:** ములుగు జిల్లా వాజేడు మండలం పరిధి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను వాజేడు ఎంపీడీవో శ్రీకాంత్ నాయుడు సందర్శించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల మంజూరైన లబ్ధిదారు పనులు తొందరగా పూర్తి చేయాలని, కట్టుకున్న లబ్ధిదారులకు మూడు దాపాలుగా బిల్లులు చెల్లించడం జరుగుతుంది. కట్టుకున్న వారికి బిల్లులు తొందరగానే జమ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కార్తీక్, మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పైప్పు లీకేజీ.. పట్టించుకోని బంచరాయితండ గ్రామ కార్యదర్శి

- సమస్యను పరిష్కారం చేయని కార్యదర్శి యాకుబ్ పాషా పై తక్షణమే చర్యలు తీసుకోవాలి
- పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్



**కురవి, విశాలభారతి:** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచరాయితండ గ్రామపంచాయతీ పరిధిలో బంచరాయితండ గ్రామంలోకి వెళ్లే రహదారి ఎంట్రీ లోనే ఎడమ పక్కన మరియు బంచరాయితండ బొడ్రాయి గల్లీలో రోడ్డు పక్కన పైపు లీకేజీలు,బంచరాయితండ గ్రామ పంచాయతీ పైప్ లీకేజీలలో కోరుకుపోయి ఉన్నా కూడా గ్రామ కార్యదర్శి యాకూబ్ పాషా పట్టించుకోవడంలేదని భానోత్ దేవేందర్,మరియు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. పైపు లీకేజీలు అయినా కూడా పైపులలో నీళ్లు వచ్చినప్పుడు ఆ యొక్క నీళ్లు పైకి వచ్చి అంత బురదమయంగా మారుతుంది. లీకేజ్ పై నుండి వాహనాలు వెళ్లి పైకొచ్చిన నీరు అంతా బురద బురద అయిన తరువాత ఆ పైపులో నీళ్లు ఆగిపోయిన తరువాత పగిలిన పైపులో బురద నీరు వెళ్లిపోయి ఆ యొక్క నీళ్లు నల్లాల రూపంలో గాబులల్లో హౌస్ లలో రావడం వల్ల గ్రామ ప్రజలకు గజ్జి,దురద,తామర గోకుడు కలరా లాంటి విష జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ కార్యదర్శి యాకూబ్ పాషా కు పైపు లీకేజీలు ఉన్నాయని వాటి సమస్యలను పరిష్కరించమని ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యదర్శి పైపు లీకేజ్ అయినయి అంటే మరి నేనేం చేయ్యను బిల్లులు రాని దానికి అనేసి చేతులు దులుపుకుంటున్నారు. ఇంటి పన్నులు వసూలు చేసిన కార్యదర్శి గ్రామపంచాయతీ లో ఫండ్ లేదు దేనితో చేయాలి నేను పని అని చేతులు దులుపుకుంటున్నారు. తక్షణమే పై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

## పలహారబండ్ల ఊరేగింపు కార్యక్రమాల్లో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్



**నాచారం, విశాలభారతి:** మల్లాపూర్ బోనాల పండుగ వేడుకల్లో భాగంగా మల్లాపూర్ డివిజన్ ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి తేజ ఆధ్వర్యంలో మరియు టీం బాయ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అమ్మవారి పలహార బండ్ల ఊరేగింపు కార్యక్రమాలకి గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కమిటీ మెంబెర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు స్థానికులు పాల్గొన్నారు.



## మాదిగ జర్నలిస్ట్ ఫోరం కరపత్రాలు ఆవిష్కరణ

- మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు
- మాజీ కౌన్సిలర్ విసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి
- పట్టణ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్
- ఎస్సీ సెల్ అధ్యక్షులు బాషిపాంగు రవికాంత్

**డోర్నకల్, విశాలభారతి:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని తొమ్మిదవ వార్డులో మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్ విసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, తన నివాసంలో, రాష్ట్ర రెండవ మహాసభ తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం కరపత్రాలను ఆవిష్కరించారు అనంతరం మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ,ఆర్ & బి గెస్ట్ హౌస్ ,లో మరిపెడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్ , మరిపెడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బాషిపాంగు రవికాంత్, మరిపెడ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జాటోత్ సురేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, దేవరశెట్టి లక్ష్మీనారాయణ, తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం, రాష్ట్ర రెండవ మహాసభ కరపత్రాలను, ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం మరిపెడ మండల అధ్యక్షులు చింత వెంకన్న, కార్యవర్గ సభ్యులు, తప్పెట్ల సైదులు ,చింత దిలీప్, తదితరులు పాల్గొన్నారు.



## బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తక ఆవిష్కరణ

**పెద్ద అంబర్‌పేట్, విశాలభారతి:** పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ సీనియర్ బీజేపీ నాయకులు కళ్లెం బాల్ రెడ్డి ఆహ్వానం మేరకు హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయకి తన నివాసంలో తేనేటి విందు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దత్తాత్రేయ ఆత్మకథ "ప్రజల కథే నా ఆత్మకథ" పుస్తకాన్ని ఆవిష్కరించారు,అనంతరం కళ్లెం బాల్ రెడ్డి దత్తాత్రేయ ని ఘనంగా సత్కరించారు,
ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీకి చెందిన ప్రముఖులు సీనియర్ నాయకులు బి.ఎస్. పాపయ్య గౌడ్ , గంట ప్రభాకర్ రెడ్డి, పిల్లి శ్రీనివాస్ యాదవ్, షకీల్ మీర్జా, నూకల శంకర్ రెడ్డి ,ధనరాజ్ రెడ్డి చక్రాధ రెడ్డి తో పాటు బాట సింగారం బీజేపీ నాయకులు దారమోని గోవర్ధన్ , హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఆయిల్ పామ్ సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలి

### కలెక్టర్ విజయేందిర బోయి

**భూత్పూర్, విశాలభారతి:** రైతులు ఆయిల్ పామ్ సాగుకు ప్రాధాన్యం ఇస్తూ.. ఆర్థికంగా బలోపేతం కావాలని కలెక్టర్ విజయేందిర బోయి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని తాటిపర్తిలో రైతులు సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ తోటలను పరిశీలించారు. అదే గ్రామానికి చెందిన మహిళా రైతు మంజుల ఐదెకరాల్లో సాగు చేసిన ఆయిల్‌పామ్ తోటను పరిశీలించి, మాట్లాడారు. ఇప్పటి వరకు 29 మెట్రిక్ టన్నుల ఆయిల్ పామ్ గెలలను కోసి విక్రయించగా, రూ.4.32 లక్షల ఆదాయం వచ్చిందని మహిళా రైతు కలెక్టర్‌కు వివరించారు. ఈ ఆయిల్ గెలలను ఫ్రీయూనిట్ కంపెని వారు ప్రభుత్వం నిర్దేశించిన ధరకు రైతుల వద్ద కొనుగోలు చేసి సత్వరమే డబ్బులు అందిస్తారని కలెక్టర్ అన్నారు. అక్కడికి వచ్చిన హస్నాపూర్ గ్రామానికి చెందిన ఆయిల్ పామ్ తోటలను సాగు చేస్తున్న రైతులు శేఖర్‌రెడ్డి, నర్సిహ్మారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డితో కలెక్టర్ మాట్లాడారు. అదే గ్రామానికి చెందిన రైతు ఎగ్గని నర్సిములు 25 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నట్లుగా కలెక్టర్‌కు వివరించారు. అక్కడి నుంచి కొత్తమొలర్గ గ్రామ శివారులో రైతు చింతకాయల రాములు తోటను కలెక్టర్ సందర్శించారు. ఆయిల్ పామ్ తోటలను సాగు చేయడానికి ప్రభుత్వం రూ.50 వేలు అందించడం జరుగుతుందన్నారు. 4 సంవత్సరాల పాటు మొక్కల పెంపకానికి రూ.11 వేలు, డ్రిపు పరికాలకు రూ.21 వేలు, మేయిటెన్స్ కోసం ఎకరాకు రూ.16.800 అందిస్తుందని కలెక్టర్ రైతులకు వివరించారు. జిల్లా వ్యాప్తంగా 4298 ఎకరాల్లో రైతులు ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారన్నారు. అయితే జిల్లా వ్యాప్తంగా 39 మంది రైతులు 255 ఎకరాల్లో దాదాపు 500 మెట్రిక్ టన్నుల ఆయిల్ పామ్ గెలలు ఉత్పత్తి అయినట్లుగా జిల్లా ఉద్యాన శాఖ అధికారులు వేణుగోపాల్, అనిల్‌కుమార్ వివరించారు. అధికారులు స్వప్న, ప్రీయూనిట్ ఆయిల్ పామ్ కంపెని జోనల్ మేనేజర్ రాకేష్, జిల్లా మేనేజర్ బాలరాజు పాల్గొన్నారు.

### ఉదండాపూర్ నిర్వాసితులకు వసతులు కల్పించాలి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్... ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసిత కుటుంబాలకు కేటాయించే ప్లాట్లలో వసతులు కల్పించాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రెవెన్యూ, ఇరిగేషన్, సర్వేల్యాండ్ రికార్డ్స్, మిషన్‌భగీరథ, సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఉందడాపూర్ రిజర్వాయర్ కింద వల్లూర్, తుమ్మకుంటతండా, రేగడిగడ్డతండా, చిన్నగుంటతండా, శానుతండా, ఒంటిగుడిసె తండా, పోలేపల్లి వ్యవసాయ క్షేత్రంలో ఇళ్లు కోల్పోయిన నిర్వాసిత కుంటుంబాలకు, అవార్డు అందుకున్న వారందరికీ పునరావాసం కింద 300 గజాల స్థలం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రైమరీ హెల్త్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలు, వెటర్నరీ హాస్పిటల్, కమ్యూనిటీ హాల్స్, గ్రామ పంచాయతీ భవనం, పార్కులను, రోడ్లను, డ్రైనేజీలు, విద్యుత్, ఓవర్ హెడ్‌ట్యాంక్, మిషన్‌భగీరథ పైపులు వంటి మౌలిక వసతులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అదనపు కలెక్టర్ నరసింహారెడ్డి, ఆర్డీవో నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

## సరైన సమయంలో పౌష్టికాహారం అందించాలి

**గద్వాల న్యూటౌన్, విశాలభారతి:** అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలకు సరైన సమయంలో పౌష్టికాహారం అందించాలని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ అన్నారు. మంగళవారం పట్టణంలోని గంజిపేట అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. సెంటర్‌లో ఉన్న పిల్లలు, తల్లులు, బాలింతులకు అం దుతున్న సేవల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బాలలకు మంచి విద్యను అంది ంచి వారి పునాదులు మరింత బలోపేతం చేయాలన్నారు. డేటా నమోదు కోసం ఉపయోగిస్తున్న మొబైల్ యాప్‌ను తనిఖీ చేసి సమాచా రం నిబంధనల ప్రకారం కచ్చితంగా నమోదు చేయాలన్నారు. పిల్లల్లో సామ్, మ్యామ్ లాంటి పోషకాహార లోపాలు ఏర్పడకుండా వారికి సమతుల్యమైన పోషణ అందించి, ఆరోగ్యంగా ఉండే లా చూడాలన్నారు. పోషన్ ట్రాకర్, ఎన్‌హెచ్‌టీఎస్ యాప్‌లలో సమాచారం ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. గర్భిణుల ఆరోగ్యంపై పర్యవేక్షణ కొనసాగిస్తూ, వారికి అవసరమైన పోషకాహారంపై అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఎలాంటి ఇబ్బం దులు కలుగుకుండా చూడాలని, మంచి ఆహా రం, పరిశుభ్రత, అవసరమైన సదుపాయాలు కల్పి స్తూ కేంద్రాన్ని సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రజియా, లక్ష్మి ఉన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.